## దివ్యాంగ విద్యార్థులకు ఫిజియోథెరపీ

ఎల్లారెడ్డి ప్రభాతవార్త

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న భవిత సెంటర్లో బుధవారం ఫిజియోథెరపీ వైద్యులు అరుణ్ 7 మంది విద్యార్థులకు అంగవైకల్యం చెందిన పిల్లలకు వ్యాయామం నిర్వహించారు. 7 మంది పిల్లలకు ఒక్కొక్కరికి ఒక్కొక్క రకం అంగవైకల్యం చెందిన వారికి పలు విధాలుగా వ్యాయామం నిర్వహించి వారి తల్లిదండ్రులకు వారం రోజులపాటు వైద్యులు సూచించిన మేరకు వ్యాయామం నిర్వహించాలని వైద్యులు అంగవైకల్యం చెందిన విద్యార్థులు తల్లిదండ్రులకు తెలిపారు. వారానికి ఒకసారి నిర్వహించే ఫిజియోథెరపీ ద్వారా ఎంతో మంది పిల్లలకు ఆరోగ్యం సమకూరుతుందని ఫీజు తెరపి సెంటర్కు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు వైద్యులు చేస్తున్న వ్యాయామం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



అంగవైకల్యం చెందిన పిల్లలు వారంకోసారి నిర్వహించే భవిత సెంటర్ కు రావాలని వైద్యుల అరుణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో, ఫిజియోథెరపీ, ఐఈఆర్పి, శివకుమార్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న జాతీయ లోక్ అదాలత్

ఎల్లారెడ్డి, ప్రభాతవార్త

ఈ నెల 12వ తేదీన జాతీయ లోక్ అదాలత్ ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు ఆవరణలో నిర్వహించనున్నట్లు న్యాయ మూర్తి హారిక తెలిపారు. సివిల్, రాజీ చేయదగిన క్రిమినల్ కేసులలో వేగవంతమైన, సామరస్య పరిష్కారం కోసం నవంబర్ 12న జాతీయ లోక్ అదాలత్ జరగనుంది. ఈ మేరకు ఎలాంటి రుసుము లేకుండా లోక్ అదాలత్లో ఉచితంగా కేసులను పరిష్కరించు కోవచ్చని పేర్కొన్నారు.

నిజామాబాద్ | కామారెడ్డి

వార్త

# చట్టం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కల్గిఉండాలి

## ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక

ఎల్లారెడ్డి, ప్రభాతవార్త

ఎల్లారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో,ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయ మూర్తి హారిక చట్టం పట్ల ప్రతిఒక్కరికీ అవగాహన కల్గిఉండలి, అని జాతీయ న్యాయ సేవా దినోత్సవం అవగాహనా, సదస్సు నిర్వహించారు. అవగాహన సదస్సులో న్యాయ మూర్తి హారిక మాట్లాడుతూ,చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించేందుకు బుధవారం జాతీయ న్యాయ సేవా దినోత్సవం నిర్వహించనున్నట్లు ఎల్లారెడ్డి, మున్సిఫ్ కోర్టు న్యాయ మూర్తి హారిక అవగాహన సదస్సులో, తెలిపారు. చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించేందుకు 1987లో న్యాయ సేవాధికార సంస్థల చట్టం తీసుకు వచ్చారని, 1995 నంబరు 9న అమల్లోకి వచ్చిందని చెప్పారు. అప్పటి నుంచి ఇదే రోజున జాతీయ న్యాయ సేవా దినోత్సవం జరుపుకుంటున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల వారు ఉచిత న్యాయ సహాయాన్ని పొందొచ్చని స్పష్టం చేశారు. చాలా దేశాల్లో, మధ్యవర్తిత్వ మరియు న్యాయ సేవలు, అనుకూల న్యాయ సేవలు, సాధారణంగా, డిమాండ్ తగ్గడం లేదా ఖాతాదారుల చే ముంచెత్తడం కారణంగా మూసివేయబడతాయి. ఈ ప్రక్రియను సమర్థవంతంగా చేయడానికి ప్రత్యేక చట్టాలు ఏవీ రూపొందించనప్పటికీ, లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం మరియు ఉచిత న్యాయ సహాయం వంటి ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాలు రూపొందించబడ్డాయి. 1987 అక్టోబర్ 11న లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం 1987 ను అమలు చేశారు. ఈ చట్టం 1995 నవంబర్ 9న అమల్లోకి వచ్చింది. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ఏఎల్ఎస్ఏ) దాని నిబంధనల కింద 5 డిసెంబర్ 1995న ఏర్పడింది. ఎన్ఏఎల్ఎస్ఏ ఉచిత న్యాయ సహాయం మరియు అవసరమైన వారికి సలహా, మధ్యవర్తిత్వం మరియు సామరస్యపరిష్కారం



ద్వారా కేసులను పరిష్కరించడం వంటి కార్యక్రమాలను చేపట్టింది. ఇది భారతీయ న్యాయస్థానాల యొక్క పెన్డెన్సీ లోడ్ (బ్యాక్లాగ్) తగ్గించడానికి ఒక ప్రత్యేక ప్రయత్నం, అలాగే అవసరమైన వ్యాజ్యాలకు న్యాయం ప్రాప్తి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, జాతీయ న్యాయ సేవల దినోత్సవాన్ని మొదటిసారిగా 1995లో నిర్వహించారు. ప్రతి రాష్ట్రం యొక్క లీగల్ సర్వీసెస్ అథారిటీ రాష్ట్ర, జిల్లా స్థాయి మరియు తాలూకా స్థాయి సంస్థల ద్వారా రోజును నిర్వహిస్తుంది. లీగల్ సర్వీసెస్ ఆథరైజేషన్ చట్టం కింద వివిధ నిబంధనల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు మరియు లిటిగేషన్ హక్కు కొరకు లీగల్ సర్వీసెస్ డే ని పాటిస్తారు. ప్రతి న్యాయపరిధి లోక్ అదాలత్ న్యాయ సహాయ శిబిరాలు మరియు న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తుంది,అని ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు న్యాయ మూర్తి హారిక జాతీయ న్యాయ సేవా దినోత్సవం అవగాహన సదస్సులో తెలిపారు. ఈ కార్యక్రమం లో యెల్లారెడ్డి ,డి యస్పి శ్రీనివాసులు ,మున్సిఫ్ కోర్ట్ న్యాయవాదులు పండరి,శ్రీకాంత్,,నాయబ్ తహసిల్దార్,వరలక్ష్మి,ఎపియం ప్రసన్న రాణి,సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సబ్ ఇన్స్పెక్టర్ గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# యంత్ర లక్ష్మికి.. మంగళం

నిజామాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



వ్యవసాయ రంగంలో మారుతున్న విప్లవత్మక మార్పులతో యాంత్రికరణ పరికరాల సేవలు అనివార్యమైనవి. సాంప్రదాయ పంటల సాగుకు చరమగీతం పడటంతో పాటు ఆధునిక వ్యవసాయ సాగులపై రైతుల దృష్టి సారించడంతో యంత్రాల ఉపయోగం మరింత పెరిగింది. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన రైతులను వ్యవసాయ రంగంలో ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం యంత్ర లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా 50శాతంపై సబ్సిడీ యంత్ర పరికరాలను పంపిణీ చేసేందుకు శ్రీకారం చుట్టింది. 2016, 17లో యంత్ర లక్ష్మీ పథకం ప్రవేశపెట్టి సబ్సిడీపై యంత్రాల పరికరాలను రైతులకు అందజేసింది. అదే విధంగా ఈ పథకం ద్వారా ప్రతి ఊరిలో రెండు నుంచి మూడు ట్రాక్టర్లను సబ్సిడీపై పంపిణీ చేశారు. క్రమేపి ఈ పథకం ద్వారా అర్హులకు కాకుండా అన ర్హులకు ట్రాక్టర్లు వెళ్లాయి. అంతేకాకుండా ట్రాక్టర్ల పంపిణీలో స్థానిక నాయకుల జోక్యం తీవ్రంగా ఉండటంతో ప్రభుత్వం కాస్త ఆలోచనలో పడింది. దీనిపై సమాలోచనల మధ్య అప్పటినుండి ఇప్పటివరకు ట్రాక్టర్ల కేటాయించడం నిలిపివేసింది. ఇదే పథకం ద్వారా రైతులకు కేజీవీల్, కల్టివేటర్లు, పవర్ స్ప్రేయర్లు 50% పై పంపిణీ చేసింది. దీంతో ట్రాక్టర్లు కేటాయించడంలో నెలకొన్న గందరగోళంలో యాంత్రికరణ పరికరాలకు పంపిణీ చేయకుండా నిలిపివేయడంతో యంత్ర లక్ష్మీకి మంగళం పాడింది అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో వాటి పైన ఆధారపడి వ్యవసాయ సాగు చేసుకునే రైతులు ప్రతి సీజన్లో ఇబ్బందులు పడుతున్నారు . పొలం దున్నే సమయంలో ఎక్కువగా ట్రాక్టర్లను ఉపయోగిస్తుంటారు. కేజువెల్, రోటివేటర్, ప్లాంట్ యంత్రాల ఉపయోగం ఉంటుంది. ప్రతి ఏటా సబ్సిడీ పరి కరాలతో పంటల సాగు చేసిన రైతులకు ఆరేళ్లుగా సబ్సిడీ పరి కరాల పంపిణీ పథకం పత్తా లేకుండా పోవడంతో ఆర్థికంగా బాగా దెబ్బతింటున్నారు. కూలీల కొరతతో రైతులు ఆ సమస్యను అధిగమించేందుకు ప్రత్యామ్నాయ పరిస్థితులైన యంత్ర పరికరాల వాడకంపై దృష్టి సారిస్తున్నారు. వాటిని కొనుగోలు చేయాలంటే రైతులకు అధిక మొత్తంలో పెట్టుబడులు కావడంతో ముందుకు రావడం లేదు. గతంలో మహిళా సంఘాల ద్వారా కూడా పవర్ స్ప్రేయలరు, రోడ్డు వేటల్లరు, కల్టివేటర్లు రైతులకు అద్దెకి ఇచ్చేవారు. కానీ అ యంత్ర పరికారాలు సంఘాల ద్వారా కనిపించకపోవడంతో రైతులకు మరింత ఇబ్బందులు పడుతున్నారు. వరి తర్వాత పంటల సాగులో మొక్కజొన్న పంట నిలుస్తుంది ఈ పంట సాగులో సైతం ట్రాక్టర్ వినియోగంతో పాటు యంత్రపరిగరాల ఉపయోగం ఎక్కువగా ఉంటుంది. పండించిన పంటలకు కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లేందుకు ట్రాక్టర్ల వాడకం రైతులు ఎక్కువగా వినియోగిస్తున్నారు. దీంతో రైతుల అవసరాలను వారిని మరింత ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తిరిగి ముంగిట్లోకి యంత్ర లక్ష్మీ పథకం ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.

## 'బహుజనులను విస్మరించడం సరికాదు'



ఎల్లారెడ్డి, ప్రభాతవార్త

గత రెండు రోజుల క్రితం మంగళవారం నాడు బహుజన, గిరిజన ఆత్మీయ సమ్మేళనం సమావేశం నిర్వహించి నట్లు, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ,నాయకులు,మోహన్ నాయక్ అన్నారు.అనంతరం మోహన్ నాయక్ మాట్లాడుతూ సమాన అవకాశాలు, ప్రయోజనాలు కల్పించడానికి రిజర్వేషన్లను శక్తివంతమైన ఆయుధంగా రూపొందించారు. ఇప్పుడు కొత్తగా ఆర్థిక కొలమానాల ఆధారంగా రిజర్వేషన్లు ప్రవేశ పెట్టడం ఆమోదయోగ్యమే, కానీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు ఇప్పటికే రిజర్వేషన్ ఫలాలు పొందుతున్నారన్న కారణంతో వారిని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల నుంచి మినహాయించడం కొత్తగా అన్యాయం చేయడమే. వీరు సమాజంలో నిరుపేదలుగా ఉన్నప్పటికీ "ఇతరుల" పేరుతో ఆర్థికంగా బలహీన వర్గాల(ఈడబ్ల్యూఎస్) రిజర్వేషన్ల పరిధి నుంచి మినహాయించారు. వాస్తవానికి కులం, తరగతితో సంబంధం లేకుండా అత్యంత నిరుపేదలను దీని పరిధిలోకి తీసుకోరావాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే అవకాశం కల్పించినట్లయింది. రాజ్యాంగం పరంగా ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ లుగా గుర్తింపు పొందిన ప్రజలను పూర్తిగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల నుంచి విస్మరించడం వివక్ష తప్ప మరొకటికాదు. అది సమానత్వ సిద్ధాంతాన్ని ధ్వంసం చేస్తోంది. 103వ రాజ్యాంగ సవరణ రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ఉల్లంఘిస్తోంది అని మోహన్ నాయక్ తెలిపారు. అలాగే న్యాయమూర్తి జస్టిస్ రవీంద్ర భట్ గారు ధర్మాసనంలో మెజారిటీ 3:2 సభ్యుల తీర్పునకు భిన్నమయిన అభిప్రాయాన్ని విలువరించిన మీకే మా సంపూర్ణ మద్దతు అని "జాతీయ గిరిజన శక్తి సంఘం" ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు మోహన్ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## యువతకు హెల్మెట్ల పంపిణీ

బోధన్, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ నాయకులు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో యువతకు బుధవారం హెల్మెట్ల పంపిణీ చేశారు. మండలంలోని కొప్పర్గ గ్రామంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న కారణంగా హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ద్వి చక్రవాహనాలపై ప్రయాణించేటప్పుడు తప్పకుండా హెల్మెట్లు ధరించాలని సూచించారు. ఇలా చేయడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కాకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## జిజిహెచ్ లో 88 మంది ఉద్యోగుల తొలగింపు

నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సులుగా పనిచేస్తున్న 88 మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించారు. వీరు ఐదేళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో తమ విధులను నిర్వహిస్తున్నారు. జీవో నెంబర్ 544 ప్రకారం వీరిని విధుల్లో నుండి తొలగిస్తున్నట్లు వైద్యశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. కాంట్రాక్ట్ ఉద్యోగులకు మూడు నెలలుగా రావాల్సిన జీతాలు అడగడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో వారు వైద్యశాఖ మంత్రి హరీష్ రావును కలిశారు.

## నగర శివారులో యువకుని హత్య

నిజామాబాద్ టౌన్ ప్రభాతవార్త



నిజామాబాద్ నగర శివారులోని మల్లారం గండి అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని యువకులు మృతదేహాన్ని కనుగొన్నట్లు ఎసిపి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎవరో పథకం ప్రకారమే హత్య చేసి ఇక్కడ పడేసినట్లు పేర్కొన్నారు. హత్య చేసి మృతదేహాన్ని తగలబెట్టేందుకు ప్రయత్నించారని తెలిపారు. కేసు నమోదు చేసుకొని సంఘటన స్థలంలో దొరికిన కత్తి, మద్యం బాటిళ్ల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సభాపతికి ఘన స్వాగతం పలికిన కోటగిరి మండల నాయకులు



బాన్సువాడ, నవంబర్ 9, ప్రభాతవార్త

తెలంగాణ సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డికి కోటగిరి మండల నాయకులు బుధవారం ఘన స్వాగతం పలికారు. కోటగిరి మండల సుద్దులం గ్రామంలో అర్హులైన పేద కుటుం బాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. అలగే మండల నాయకులతో కలసి బైక్ ర్యాలీ లో పాల్గొన్న తెరాస పార్టీ నాయకులు శ్రీ పోచారం సురేందర్ రెడ్డి.ఈ కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ భవనం, నూత నంగా నిర్మించిన బ్రిడ్జి,వాటర్ ట్యాంక్, కాంపౌండ్ వాల్లను తమ చేతుల మీదుగా పోచారం శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. ఈ కా ర్యమంలో మండల తెరాస పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు టీకాలు

బాన్సువాడ నవంబర్ 9 ప్రభాతావార్త

కోనాపూర్ పాఠశాల విద్యార్థులకు టీకాల కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ సర్పంచ్ వెంకటరమణ బుధవారం తెలిపారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులని వారి ఆరోగ్యం పట్ల తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన అభినందించారు. కోనాపూర్ గ్రామములో. ఎం పి ఎస్. పాఠశాల , జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు. టీ.డీ.ఇంజక్ష షన్స్. ఇవ్వటం జరిగింది. గ్రామపంచాయతీ సెక్రెటరీ భరత్ విద్యా కమిటీ చైర్మన్ ఈశ్వర్ గౌడ్, హెడ్ మాస్టర్. చారి, సౌజన్య, ఏ ఎన్ ఎం. శోబ, ఉపాధ్యాయులు దుర్గా ప్రసాద్, నర్సింగ్ రావు, అంజయ్య, రాజు, విజయ లక్ష్మి, సౌజన్య, పుష్పవతి, గ్రామ పెద్దలు ,వార్డ్ మెంబర్లు ,ఆరోగ్య సిబ్బంది మంజుల, సత్యవ్వ, పల్లవి, అనురాధ,సంతోష్ గౌడ్, పాలుగొన్నారు.

## నేటితో ముగియనున్న ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు

పిట్లం, నవంబర్9, (ప్రభాతవార్త)

ఓపెన్ పాఠశాల పది, ఇంటర్ ప్రవేశ దర ఖాస్తులకు నేడే చివరి తేదీ అని ఓపెన్ స్కూల్ ఇంచార్జ్ బన్సిలాల్ తెలిపారు. అప రాధ రుసుంతో ప్రభుత్వం ఇప్పటికే మూడు సార్లు అవకాశం కల్పించింది అని నవం బర్10 చివరి తేదీతో ఈ అవ కాశం ముగి స్తుంది అని ఒక ప్రకటనలో తెలిపారు. చదువు మధ్యలో మానేసిన డ్రాప్ అవుట్ విద్యార్థులకు ఇదొక గొప్ప అవ కాశం అని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సంప్రదించి అడ్మిషన్ తీసుకోవాలి తెలిపారు.

## చెరువులో దూకి మహిళ ఆత్మహత్య

బిచ్కుంద, ప్రభాతవార్త

చెరువులో దూకి మహిళా ఆత్మహత్య చేసుకున్న సంఘటన బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బండ రెంజల్ గ్రామానికి చెందిన పిట్ట పేరవ్వ జీవితంపై విరక్తి చెంది చెరువుల దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## స్వర్ణకార సంఘం ప్రథమ కార్యవర్గ సమావేశం



ఎల్లారెడ్డి: ప్రభాతవార్త

ఎల్లారెడ్డి నియోజక వర్గ కేంద్రంలోని స్థానిక ఎర్రమన్నుకుచ్చ ప్రాంతంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణ స్థలంలో కామారెడ్డి జిల్లా స్వర్ణకార సంఘ ప్రథమ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి గారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధి కొరకు ప్రతీ ఒక్క సభ్యుడు కృషి చేయాలని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకార సంఘాల అభ్యున్నతికి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మంచొల్ల రాజమౌళి చారి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కంసాలి ప్రహ్లద చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కంసాలి రామాచారి, జిల్లా కోశాధికారి చెన్నోజు శేషకుమార్ చారి, జిల్లా ఉపాధ్యక్షులు తాటి ప్రసాద్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ చారి, ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి రాంచందర్ చారి, కోశాధికారి వి.శ్రీనివాస్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి యస్.నవీన్ చారి, సుగుణాకర్ చారి, ఈశ్వర్ చారి, ప్రవీణ్ చారి, మరియు ఇతర మండలాలు స్వర్ణకార సంఘం నాయకులు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దర్గాను సందర్శించిన సభాపతి

బాన్సువాడ, ప్రభాతావార్త



బాన్సువాడ నియోజకవర్గం లోని నసుర్లబాద్ మండల దుర్కి గ్రామ శివారులోని సయ్యద్ అల్లావుద్దీన్ బాషా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి. వారితో కలిసి పాల్గొన్న తెరాస పార్టీ నాయకులు శ్రీ పోచారం సురేందర్ రెడ్డి. అనంతరం బృహత్ పల్లె ప్రగతి వనం లో శ్రీ గంధం చెట్లను పరిశీలించారు. మండల పరిధిలోని నాయకులు కూడా స్పీకర్ పాల్గొన్నారు .

## స్త్రీ ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు

నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త

క్యాన్సర్, స్త్రీ ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు గురువారం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ బందారి సుజాత ఒక ప్రకట నలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ సాయి మహిళా కమిటీ, బందారి గ్రూప్ విజయలక్ష్మి హాస్పిటల్, విశ్వవికాస్ హై స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ దండు నీతు కిరణ్, సినీ నటులు కోటేశ్వరరావు మానవ హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి నగర్లోని విశ్వ వికాస్ హై స్కూల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సును అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బిజెపిలో చేరికలు

బిక్కనూర్, ప్రభాతవార్త::

మండలంలోని కంచర్ల గ్రామ ఒకటో వార్డు సభ్యుడు పోశెట్టి రాజు బుధవారం టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ కాటిపల్లి వెంకట రమణారెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వార్డ్ మెంబర్ పోశెట్టి రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి గ్రామాల అభివృద్ధికి కృషి చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు. ఈ కార్య క్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చిన్నోళ్ల శంకర్, పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.



# కళ్యాణ లక్ష్మి పథకం నిరుపేదలకు వరం

## జుక్కల్ ఎమ్మెల్యే హన్మంథ్ షిండే

నిజాంసాగర్ నవంబర్ 9, ప్రభాతవార్త:

నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు ఎంతో వరంలాంటిదని జుక్కల్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హన్మంత్ షిండే, ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దఫేదర్ రాజు అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద గున్కుల్,కోమలంచ,గోర్గల్,మంగ్లూర్ గ్రామాలలోని ఐదుగురికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే,జడ్పీ మాజీ చైర్మన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద లక్ష 116 రూపాయలను పేదింటి ఆడబిడ్డ వివాహానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందన్నారు.నిరుపేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పట్లోల్ల దుర్గారెడ్డి, సిడిసి చైర్మన్ గంగారెడ్డి, వైస్ ఎంపిపి మనోహర్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గైని విఠల్,మండల టిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు సాదుల సత్యనారాయణ, మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు రమేష్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ లు వాజీద్ అలీ, ఒంటరి కళ్యాణి విఠల్ రెడ్డి,నర్సింహారెడ్డి, సర్పంచ్ లు పిట్ల అనసూయ సత్యనారాయణ,పున్న నారాయణ, లక్ష్మీనారాయణ,యాటకారి సంగవ్వ నారాయణ, చందర్, అంజయ్య, నాయకులు బాబ్బర్ సింగ్, మహమ్మద్ అబ్దుల్ ఇస్మాయిల్ ,గైని రమేష్, దేవదాస్,పుప్పాల విఠల్, లింగాలరాం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో..
# తెలంగాణ నెంబర్ వన్

## సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి



**బాన్సువాడ, నవంబర్ 9, ప్రభాతవార్త**

సంక్షేమ పథకాలు అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం బాన్సువాడ నియోజకవర్గం రుద్రూరు మండల కేంద్రం, కోటగిరి మండలం సుద్దులం గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ,ప్రారంభోత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి . పాల్గొన్న బోధన్ రెవెన్యూ అధికారి రాజేశ్వర్, నాయకులు పోచారం సురేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు. ఈసందర్భంగా జరిగిన గ్రామ సభలలో స్పీకర్ పోచారం మాట్లాడుతూ. కేసీఆర్ గారు ముఖ్యమంత్రి అయ్యాకనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో దేశంలో ఆదర్శంగా నిలిచింది. కేసీఆర్ లాగా దేశంలో అనేక మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. కానీ వారి రాష్ట్రాలలో రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ లేదు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తున్నది. వైకుంఠ దామాలు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, సిసీ రోడ్లు, డ్రైనేజీలు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అన్ని కూడా తెలంగాణ ప్రభుత్వం వచ్చాకనే మొదలయ్యాయి. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరంటు, పుష్కలంగా విత్తనాలు, ఎరువులు, పండిన పంటను మద్దతు ధరతో కొనుగోలు తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అమలవుతున్నాయి. బాన్సువాడ నియోజకవర్గానికి పదివేల రెండు పడకల గదుల ఇళ్ళు మంజూరు అయ్యాయి. ఇప్పటికే అయిదువేల ఇళ్ళు నిర్మాణం పూర్తయి లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. లబ్ధిదారులే స్వంతంగా ఇల్లు కట్టుకుంటే వందేళ్ళు దృడంగా ఉంటుంది. నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలందరికి స్వంత ఇంటి కలను నిజం చేయడమే నా లక్ష్యం. త్వరలోనే మూడు లక్షల రూపాయల పథకం వస్తుంది. అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేయిస్తాను. దేశంలో అత్యధిక మంది పేదలకు ఆసరా పెన్షన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. వృద్ధులు, వికలాంగులతో పాటుగా వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులు, బోదకాలు బాధితులకు పెన్షన్లను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. ఆసరా పెన్షన్ల కోసం నెలకు రూ. 1,250 కోట్ల చొప్పున ఏడాదికి రూ. 15,000 కోట్ల ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న పెన్షన్ రూ. 2016 మరియు వికలాంగులకు ఇస్తున్న రూ. 3016 దేశంలోనే అత్యధికం. పేదింటి మహిళ వివాహానికి కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ ద్వారా లక్షా నూట పదహారు రూపాయలు ఇస్తున్నారు. కార్యక్రమాలు రుద్రూరు లో రూ. 15 లక్షలతో నిర్మించిన యాదవ సంఘం భవనం ప్రారంభోత్సవం, రూ. 35 లక్షలతో నిర్మించే గ్రంధాలయ భవనం, రూ. 10 లక్షలతో నిర్మించే ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలకు శంకుస్థాపన కోటగిరి మండలం సుద్దులం లో నూతనంగా నిర్మించిన 58 డబుల్ బెడ్ రూం ఇళ్ళను ప్రారంభించి, రూ. 20 లక్షలతో నిజాంసాగర్ కాలువపై నిర్మించిన బ్రిడ్జి, రూ. 23 లక్షలతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్, రూ. 9 లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాలను ప్రారంభించారు.



## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన మాజీ మంత్రి

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాతృమూర్తి గంప రాజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ బుధవారం ప్రభుత్వ విప్ స్వగ్రామం బస్వాపూర్ కు చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు గంప రాజవ్వ చిత్రపటానికి పూల మాలలు వేసి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం గంప రాజవ్వ మృతికి గల వివరాలను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గంప రాజవ్వ మృతి తనను తీవ్రంగా కలుచివేసిందని, ఆమె మరణించిన సమయంలో తాను జోడోయాత్రలో ఉన్నందున అంత క్రియాలకు రాలేకపోయానని, మాతృమూర్తిని కోల్పోయిన గంప గోవర్ధన్ కుటుంబ సభ్యులు గుండె ధైర్యంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, టీపీసీసీ రాష్ట్ర



కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలను పరిష్కరించాలి'

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధం సంజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళా శాలలో ఉన్నటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, విద్యా ర్థులు త్రాగడానికి నీరు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే అమ్మాయిల మరుగుదొడ్లలో నీరు లేక చాలా ఇబ్బందులకు గురవు తున్నారని, అలాగే విద్యార్థులకు సరైన సమయంలో టైంటేబుల్ ప్రకారం విద్యను బోధించడం లేదని, కళాశాల సమస్యలపై ప్రిన్సిపల్ శ్రీనాథ్ దృష్టికి తీసుకువెళ్లిన ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదని, అధికారులు స్పం దించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార ్యక్రమంలో మండల కన్వీనర్ సమీర్ ఖాన్ నగర కార్యదర్శి శివకృష్ణ



రాజేందర్ కళాశాల ప్రెసిడెంట్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని నగర మేయర్ నీతు కిరణ్ అన్నారు. నగరంలోని న్యూ అంబేద్కర్ భవన్లో నిజామాబాద్ నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మేయర్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశంలో 73 అంశాలపై చర్చించి ఆమోదించినట్లు పేర్కొన్నారు. త్వరలోనే నగరంలోని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఓటు నమోదు ప్రక్రియ ప్రారంభం

**మాక్లూర్,ప్రభాతవార్త, నవంబర్ 09**

మాక్లూర్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శంకర్ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు విలేకర్ల సమావేశం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం యొక్క ముఖ్యఉద్దేశం ఓటు హక్కు లేని వారు ఓటర్ లిస్టులో ఓటు నమోదు ప్రక్రియ చేసుకోవాలని విలేకర్ల సమావేశంలో తెలిపారు. 18 సంవత్సరాలు నిండేవారు కూడా ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చన్నారు. 01-01-2023,01-04-2023,01-07-2023 వరకు 18 సంవత్సరాలు నిండేవారు ఓటర్ లిస్ట్‌లో పేరు నమోదు చేసికోవచ్చన్నారు. ఈ నమోదు ప్రక్రియ గురు వారం నుండి ప్రారంభం అవుతుందన్నారు. మీ మీ గ్రామాలలో గల బూత్ లెవెల్ ఆఫీసర్స్ వద్ద ఫారం 6 తీసుకోని ఆధార్ కార్డు తో అప్లై చేసుకోవాలని తెలిపారు. అలాగే ఓటర్ లిస్టులో మార్పులు,చేర్పులు ఉన్న చేసుకోవాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మరణించిన వారి పేర్లు తొలగిస్తామన్నారు. విదేశాలకు వలస వెళ్లి వచ్చిన వారు కూడా ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు లేనివారు సైతం సంబంధిత బూత్ లెవెల్ అధికారి వద్ద గల ఫారం 6(బి) లో గల సంబంధిత అడ్రస్ ప్రూఫ్ తో అప్లై చేసుకోవలన్నారు. ప్రతి వారానికి ఒక్కసారి సంబంధిత ప్రజాప్రతినిధులకు ఓటర్ లిస్ట్ వివరాలు తెలియపరుస్తాము అన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో మాక్లూర్ మండలం 65% ఆధార్ నంబర్ తో అనుసంధానం చేయబడిందన్నారు. ఓటర్ నమోదు ప్రక్రియ జనవరి 03 వరకు కొనసాగుతుందన్నారు. జనవరి 05వ,తేదీన ప్రజా ప్రకటన చేయబడుతుంది అన్నారు. మాక్లూర్ మండలంలో 52 పోలింగ్ కేంద్రాలలో ఓటర్ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో తహసీల్దార్ శంకర్ వెంట నాయబ్ తహసీల్దార్ భాస్కర్,సీనియర్ అసిస్టెంట్ వేణు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, జడ్పీ మాజీ చైర్మన్‌కు ఘనంగా స్వాగతం



**నిజాంసాగర్ నవంబర్ 9, ప్రభాతవార్త:**

నిజాంసాగర్ ప్రాజెక్ట్ జలాశయం 20 వరద గేట్ల సమీపంలో రొయ్య పిల్లల విడుదల చేసే కార్యక్రమానికి బుధవారం విచ్చేసిన జుక్కల్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హన్మంత్ షిండే, ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దఫేదర్ రాజు, సిడిసి మాజీ చైర్మన్ పట్లోల్లదుర్గారెడ్డిలకు జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి వర్ధ రెడ్డి, మండల మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డోలిసింగ్,మత్స్య కార్మికులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,జడ్పీ మాజీ చైర్మన్, సిడిసి మాజీ చైర్మన్ లకు పుష్పగుచ్చని అందించి ఘనంగా స్వాగతించారు. ఈకార్యక్రమంలో సిడిసి చైర్మన్ గంగారెడ్డి,వైస్ ఎంపిపి మనోహర్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గైని విఠల్,మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాదుల సత్యనారాయణ, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రమేష్ గౌడ్, సింగల్ విండో చైర్మన్ లు వాజీద్ అలీ, ఒంటరి కళ్యాణి విఠల్ రెడ్డి,నర్సింహారెడ్డి,సర్పంచ్ లు పిట్ల అనసూయ సత్యనారాయణ, లక్ష్మీనారాయణ,యాటకారి సంగవ్వ నారాయణ, నాయకులు మహమ్మద్ అబ్దుల్ ఇస్మాయిల్ ,గైని రమేష్, దేవదాస్,పుప్పాల విఠల్,లింగాలరాంచందర్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**కామారెడ్డి ప్రభాతవార్త ప్రతినిధి**

ప్రభుత్వ విప్పు కామరెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బీబీపేట మండల టిఆర్ఎస్ నాయకులు సోమవారం పరామర్శించారు. బస్వాపూర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ కామారెడ్డి శాసనసభ్యులు గంప గోవర్ధన్ మాతృమూర్తి స్వర్గస్తులు అయిన విషయం తెలిసింది. ఆయనను పమర్శించి వారి తల్లి ఫోటోకు పూలతో సత్కరించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నరు. పరామర్శచిన వారిలో కామారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పారికి ప్రేమ్ కుమార్, ఎంపీపీ బసులాది బలమని, వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, బిబిపెట మండల ఎంపీసీలు లక్ష్మారెడ్డి, భుమేష్, శ్రీను మండల కో ఆప్షన్ నెంబర్ మొహమ్మద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.



## హత్యా సంస్కృతి మంచిది కాదు

### మాజీ మంత్రి మహమ్మద్ ఆలీ షబ్బీర్

**కామారెడ్డి ప్రభాతవార్త ప్రతినిధి**

హత్య సంస్కృతి మంచిది కాదని పగలు ప్రతీకార చర్యలతో కుటుంబాలు రోడ్ల పైన పడతాయి కానీ ఏమి సాధించలేమని మాజీ మంత్రి, మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. నిందితులు ఎవరైనా గాని పోలీసులు నిష్పక్ష పాతంగా విచారణ జరిపి హత్యకు పాల్పడిన వారు ఎంతటి వారినైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన మాట్లాడుతూ హత్య గురైన కామారెడ్డి నియోజకవర్గ మాచారెడ్డి మండలం వేల్పుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నిమ్మ మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశరు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిన్న చిన్న తగాదాల్లో హత్యలు జరుగుతున్నాయి. నిందితులు వారం రోజుల్లో జైల నుండి



బయటకు వస్తున్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడాకుండ నిందితులను కఠినంగా శిక్షించాలని అప్పుడే ఇలాంటి నేరాలు జరగకుండా నియంత్రించవచ్చునని అన్నారు.

## ధరణి టౌన్షిప్‌లో సౌకర్యాలన్నీ ఉన్నాయి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి ప్రభాతవార్త ప్రతినిధి**

ధరణి టౌన్షిప్‌లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి టౌన్షిప్ లో ప్లాట్లు కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న ప్రజలు కలెక్టర్ కామారెడ్డి పేరిట రూ.10 వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి మండలం అడ్లూరు గ్రామ శివారులోని ధరణి టౌన్షిప్ ను బుధవారం ఆయన సందర్శించారు. ప్రభుత్వ లేఅవుట్ అప్రూవల్ ఉందని సూచించారు. విద్యుత్ సౌకర్యం, అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. మూడో విడత వేలం పాట ఈనెల 14 నుంచి 18 వరకు కామారెడ్డి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కొనసాగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధరణి టౌన్షిప్ లో తక్కువ ధరకే ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. అల్లాదకరమైన వాతావరణంలో ఈ ధరణి టౌన్షిప్ ఉందని




చెప్పారు. మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలకే ఇంటి స్థలం కొనుగోలు చేసుకోవచ్చని సూచించారు. ఉద్యోగులు, వ్యాపారులు, ఎన్నారైలు సులభ వాయిదాల వెసులుబాటుతో రుణ సదుపాయం కల్పించేందుకు బ్యాంకుల సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. సకల సదుపాయాలతో ధరణి టౌన్షిప్ రూపుదిద్దు కుంటుందని పేర్కొన్నారు.

## మొక్కలు నాటడంతోనే భారీ వర్షాలు

**నిజాంసాగర్ నవంబర్ 9, ప్రభాతవార్త:**

తెలంగాణకు హరితహారం పథకం కింద ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం మొక్కలు నాటడంతోనే భారీ వర్షాలు పడ్డాయని జుక్కల్ ఎమ్మెల్యే అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హన్మంత్ షిండే అన్నారు. బుధవారం నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిపి పట్లోల్ల జ్యోతి దుర్గా రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తెలంగాణకు హరితహారం పథకం కింద మొక్కలు నాటే కార్య క్రమం నిర్వహించడంతో వర్షాలు భారీగా కురుసాయన్నారు. సమైక్య ప్రభుత్వంలో అడవులు ఎడారిగా మారి వర్షాలు కురువ లేదని గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం కేసీఆర్ ప్రభుత్వం వరి ధాన్యం కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కోనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటు న్నామన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులో నిండుగా నీరు ఉన్నాయని యాసంగి సీజన్ కు గాను రైతులు సకాలంలో వరి నారుమర్లు వేసుకోవాలని పంటలు సాగు చేసుకోవాలన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి సకాలంలో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాలకు అందే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాల న్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద అంగన్ వాడి కేంద్రాలలో గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగు తుందన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలు కాన్పులు




చేసుకుని అప్పుల పాలు అవుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకోని ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్ ఆసుపత్రిలో నార్మల్ కాన్పులు అయ్యే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసు కుంటుం దన్నారు. మహిళలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఐసిడిఎస్ సూపర్ వైజర్లు,ఆశ వర్కర్ల ,వైద్య సిబ్బందిపై ఉంద న్నారు. దళిత బంధు పథకం కింద నిరుపేద దళిత కుటుంబాలకు పది లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని దళిత కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈసమావేశంలో ఎంపీడీవో నాగేశ్వర్,నాయబ్ తహసీల్దార్ సత్యనారాయణ,ఎంఈఓ దేవి సింగ్, మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, మండల పశుసంవర్ధక శాఖ అధికారి సయ్యద్ యూనుస్, సిడిసి చైర్మన్ గంగారెడ్డి, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గైని విఠల్,వైస్ ఎంపిపి మనోహర్, సింగల్ విండో చైర్మన్లు వాజిద్ అలీ,నర్సింహారెడ్డి,ఒంటరి కళ్యాణి విఠల్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు మహేందర్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాన్ని అందించిన డీఎస్పీ



**నిజాంసాగర్ నవంబర్ 9, ప్రభాతవార్త:**

నిజాంసాగర్ ప్రాజెక్ట్ 20 వరద గేట్ల వద్ద బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ప్యానల్ స్పీకర్ హన్మంత్ షిండే ను బాన్స్ వాడ డీఎస్పీ జగన్నాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. బాన్స్ వాడ డిఎస్పీగా కోత్తగా వచ్చి జుక్కల్ ఎమ్మెల్యే కు కలుసుకోని పుష్పగుచ్చని అందించి పరిచయం చేసుకున్నారు. అక్కడే ఉన్న ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దపేదర్ రాజు, సిడిసి మాజీ చైర్మన్ పట్లోల్ల దుర్గా రెడ్డి లకు పరిచయం చేసుకున్నారు. డీఎస్పీ వెంట బాన్స్ వాడ రూరల్ సిఐ మురళి, పిట్లంఎస్ ఐ రంజిత్ కుమార్ తదితరులు పాల్గోన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



**కామారెడ్డి ప్రభాతవార్త ప్రతినిధి**

18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఎన్ ఎస్ ఎస్, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఎన్నికల అక్ష రాస్యత క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతు. ప్రభుత్వ మూడు నెలలకు ఒకసారి కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరా రు. గ్రామాల్లో 18 ఏళ్ల నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడానికి విద్యార్థులు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఓటర్ గా నమోదైన ప్రతి ఒక్కరు వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కోరారు. కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్యాక్ లో ఎ గ్రేడ్ సాధించడానికి అధ్యాపకులు, విద్యార్థులు చేసిన కృషి అభినందనీయమని కొనియాడారు. ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిష్టయ్య, అధ్యాపకులు శంకర్, రాజ్ గంభీర్ రావు పాల్గొన్నారు.

## రామ మందిర నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**నవీపేట్, ప్రభాతవార్త**

నవీన్ పేట్ మండలంలోని శ్రీరామ మందిరం నిర్మాణ పనులకు బోధన్ ఎమ్మెల్యే షకీల్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి ఎండోమెంట్ ద్వారా 50 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. తన వంతు సహాయంగా మందిర నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆలయాన్ని సుందరంగా నిర్మించుకోవాలని గ్రామస్తులకు సూచించారు.